క్లుప్తంగా

నేడు విద్యుత్ విజయోత్సవం

కుత్బుల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం విద్యుత్ విజయోత్సవాన్ని నిర్వహించనున్నారు. షాపూర్‌నగర్‌లోని రైతు బజార్ సమీపంలోని ఎంజేఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటల విద్యుత్ విజయోత్సవ సభ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని అధికారులు కోరారు.

రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి




కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

సుభాష్‌నగర్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లిలోని ఇందిరమ్మ గృహాల వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న నిత్య పూలమాల కార్యక్రమంలో శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్‌చేస్తూ జై భీమ్ సేన ఆధ్వర్యంలో గత 56 రోజులుగా జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమానికి వారు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి మాదిగ, నరసింహులు మాల, జై భీమ్ సేన నాయకులు అంజన్న, శీను, ఐజాక్, ఈశ్వర్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీపీఎల్ విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటాం

బాలానగర్: ఐడీపీఎల్ విశ్రాంత ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు పరిష్కామయ్యేవరకు పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఉద్యోగుల నివాసాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నరేందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగ చేసి చూపించారు



ఉత్తమ రైతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్: గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని దండగన్నాయని, అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయాన్ని పండగ చేసి చూపించారని శాసన మండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి అధ్యక్షతన రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంటల ప్రణాళిక, రైతు దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రైతుల పరిస్థితి దయనీయంగా ఉండేదని, అప్పటి ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని గాలికొదిలి వ్యవసాయాన్ని దండగా అయన్నారు. సొంత రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగ పరిరక్షణకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు, రైతుల సంక్షేమానికి రైతు బంధు, రుణమాఫీ, రైతు బీమా పథకాల అమలేతో రైతు కుటుంబాల్లో ఆనందాన్ని నింపారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 50 మందికి రైతు బీమా, 3741 మంది రైతులకు ఎకరాకు 5 వేల చొప్పున గత 9 ఏళ్లలో రూ.14 కోట్ల 95 వేలు అందాయన్నారు. తెలంగాణలో నేడు రైతే రాజని, అందుకే ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనను కోరుకుంటున్నారన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ పథకాలు కోరుకుంటున్నాయని, రాబోయే రోజుల్లో తప్పకుండా రైతు వేదిక ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఐదుగురు ఉత్తమ రైతులను శాలువతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో దూలపల్లి పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రాజు, వైస్ చైర్మన్లు నల్తూరి కృష్ణ, రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి మాధవరెడ్డి ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా కొంపల్లి అభివృద్ధి



టైమ్స్ పాపర్టీ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న మంత్రి మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్: ఉత్తర తెలంగాణ జిల్లాలకు ముఖద్వారంగా ఉన్న కొంపల్లి ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కొంపల్లిలోని అస్పేసియన్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న టైమ్స్ పాపర్టీ–నార్త్ హైదరాబాద్ ప్రాపర్టీ ఎక్స్‌పో–2023ను శనివారం ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌కు ధీటుగా కొంపల్లి ప్రాంతంలో అనేక రియల్ ఎస్టేట్స్ ప్రాజెక్టులు కొనసాగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఉత్తర హైదరాబాద్‌కు ఈ ప్రాంతం కీలకంగా మారనుందన్నారు. విశాలమైన రోడ్లు, మౌలిక సదుపాయాలతో పాటు అందుబాటు ధరల్లో స్థల, ప్లాట్లు లభిస్తున్నాయన్నారు. ఈ ప్రాంతానికి నగరంలోని ఇతర ప్రాంతాలతో కనెక్టివిటీ కలిగి ఉండటంతో త్వరిత గతిన తమ గమ్యస్థానాలకు చేరుకునే వెసలుబాటు ఉందన్నారు. ఉద్యోగ, వ్యాపారవర్గాలతో ఈ ప్రాంతం భవిష్యత్ నగరాభివృద్ధిలో కీలకం కానుందన్నారు. ఈ ప్రాపర్టీ షోలో అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, హైవిజన్ డెవలపర్స్, ప్రణవ్ గ్రూప్, మకుటా డెవలపర్స్, ఎల్ఎల్‌పీ, జీకేహెచ్ ప్రాపర్టీస్, ప్రణీత్ గ్రూప్, ప్రీమార్క్ ప్రాజెక్ట్, శిల్పా ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్, రూబ్రిక్ కన్‌స్ట్రక్షన్స్, ఓంశ్రీ బిల్డర్స్ అండ్ డైవలపర్స్, నీరజ్ కన్‌స్ట్రక్షన్స్, బీవీఎమ్ ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, సన్‌యుగ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, టీఎంఆర్ ఇన్‌ఫ్రా, రిద్ధి హబిటాట్స్, ప్రైమ్ ఎస్టేట్స్ వంటి దిగ్గజ సంస్థలు తమ భవిష్యత్ వెంచర్లను ప్రదర్శనకు ఉంచాయి. ఈ ప్రాపర్టీ ఎక్స్‌పోతో పాటు సందర్శకులను ఉత్తేజరిచేందుకు నిర్వాహకులు 'స్పిన్ ఓ వీల్' తదితర వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమల్ క్రిష్ణన్, ఓం శ్రీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సీఈవో తాపస్ పటేల్, హైవిజన్ డైవలపర్స్ ఎండీ నూర్ మహ్మద్‌గిలానీ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 59పై అవగాహన సదస్సు



అవగాహన కార్యక్రమానికి హాజరైన వివిధ బస్తీలకు చెందిన నాయకులు

జగద్గిరిగుట్ట: జీఓ 59 పై ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని సమావేశం దృష్టికి తెచ్చి నివృత్తి చేసుకోవాలని మండల రెవెన్యూ సిబ్బంది అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సంజయ్‌పురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్వో సంజీవ్‌రావు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులకు జీఓ 59 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 3800 మంది జీఓ 59 కింద దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారిలో, 800 మంది మాత్రమే ఇప్పటివరకు ఫీజు చెల్లించినట్లు తెలిపారు. నోటీసులపై ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా ఓ ఇంటికి సుమారు రూ. లక్ష చెల్లించాలని నోటీసు ఇవ్వగా, పక్కన ఉన్న మరో ఇంటికి రూ.10 లక్షలు చెల్లించాలని నోటీస్ వచ్చిందని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏ సత్యనారాయణ. రేణుక, రెవెన్యూ సిబ్బంది, వివిధ బస్తీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో నీటి కటకట

సుభాష్‌నగర్: అత్యాధునిక హంగులతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయంలో నీటి వసతి లేక సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయానికి 1500 గజాల స్థలానికి కేటాయించగా, 300 గజాల విస్తీర్ణంలో రూ. 1.10 కోట్లతో భవనాన్ని నిర్మించారు. మార్చి 24న మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అధికారికంగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అయితే కార్యాలయంలో బోరు సదుపాయం లేకపోవడంతో సిబ్బంది, కార్యాలయానికి వచ్చిన ప్రజలు నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ట్యాంకర్లతో రెండు రోజులకోసారి నీటిని తెప్పిస్తున్నా అవి ఏమాత్రం సరిపోవడం లేదు. బాత్రూమ్‌లలో నీటి సదుపాయం లేక కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ ఆవరణలో బోరు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.



దేవేందర్‌నగర్‌లోని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయం..

ఎమ్మెల్సీకి ఆహ్వానం



దుండిగల్: తెలంగాణ శాసన మండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శనివారం మేడ్చల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, దుండిగల్, సూరారం సీఐ లు రామకృష్ణ, వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మేడ్చల్ ఏసీపీ కార్యాలయం, సూరారం కొత్త పోలీస్‌స్టేషన్ భవన ప్రారంభోత్సవాలకు రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ నీటి పారుదల, విద్యుత్ శాఖల అధికారులు ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దావూద్ వెంకటేశ్వరనగర్‌లోని నూర్ ఈ మొహమ్మద్ మజీదు ప్రాంతంలో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. నీటి సమస్యను ఆయా ప్రాంతాల ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్యపై అధికారులతో చర్చించి త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజిద్ సదర్, జలీల్, ఇసాక్, ఇమ్రాన్, జలీల్, శకీల్, సులేమాన్ పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా..

75వ రోజుకు చేరిన ఎమ్మెల్యే వివేకానంద్ 'ప్రగతి యాత్ర'



అభివృద్ధి పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ఎమ్మెల్యే వివేకానంద్ చేపట్టిన 'ప్రగతి యాత్ర' 75వ రోజుకు చేరింది. శనివారం ఆయన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9, 10వ డివిజన్లలో పర్యటించారు. 10వ డివిజన్‌లో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ మేకల వెంకటేష్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్ లో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని స్థానిక కార్పొరేటర్ రజిత రవికాంత్ తో కలిసి ప్రారంభించారు. 11వ డివిజన్ కేటీఆర్ కాలనీలో రూ.1.80 కోట్లతో కొనసాగుతున్న పార్క్ అభివృద్ధి పనులను స్థానిక మేయర్ కొలన్ నీలారెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ , కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్‌లతో కలిసి పరిశీలించారు. మిగిలిన పనుల త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రూ. కోట్ల విలువైన 2 ఎకరాల స్థలాన్ని కాపాడి 15 ఏళ్ల కలను నిజం చేస్తున్నందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 21న అపురూప కాలనీలో ప్రారంభమైన ప్రగతియాత్ర 75 వ రోజుకు చేరడంతో పలువురు ఎమ్మెల్యే వివేకానంద్‌ను అభినందించి సత్కరించారు. ప్రతి కాలనీలో యాత్రకు విశేష స్పందన లభిస్తోందని, ప్రజల ఆదరణ చూస్తే మరింత ఉత్సాహం వస్తుందన్నారు. మీ ఆదరాభిమానాలు ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యాబోధన



దుండిగల్: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అత్యుత్తమ విద్యనందిస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భౌరంపేట్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రామ్‌రెడ్డి అన్నారు. శనివారం భౌరంపేట్ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 10 వ తరగతి అనంతరం ఐఐటీ బాసరలో సీటు వచ్చే అవకాశంతో పాటు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్‌కు అధిక సంఖ్యలో ఎంపిక అయ్యే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యేసయ్య, ఉపాధ్యాయులు రాజేష్, రాజు, మహితారాణి, రమా కుమారి, మల్లేష్ అంగన్‌వాడి టీచర్ లలితా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

WANTED

- రైటర్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కల్గిన డ్రైవర్లు కావలెను. Q: 8th క్లాస్ & Above సంప్ర: 7799999761, 8328211312 [H-793433]
- 5సం.ల అనుభవం (60సం. లోపు వయస్సు) హెవీ లైసెన్సు డ్రైవర్లు, మెకానిక్‌లు స్కూల్ బస్ నడపటానికి కావలెను. ఇండస్ యూనివర్సల్ స్కూల్, యాప్రాల్. ఫోన్ : 9000551051. [HA-93433]
- పెట్రోల్ బంక్ లో పనిచేయుటకు హెల్పర్స్ - M/F, P/F టైం, భారత్ పెట్రోలియం, సంగీత్ క్రాస్ రోడ్, సికింద్రాబాద్, పర్సనల్ గా కలవండి. టైం: 10am-5pm. ఫోన్ : 8501879305 [HA-29563]
- శతాబ్ది ఆర్గానిక్ ప్రొడక్ట్‌కు డిస్ట్రిబ్యూట్ చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలర్స్ కావలెను. వివరాలకు ఫోన్ : 9966189898 [H-778997]
- ప్రముఖ ప్రైవేట్ ఆఫీసులో పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ & ఫీల్డ్ వర్కర్స్ పురుషులు కావలెను. జీతం:10000/- నుంచి 15000/-, నాగోల్. ఫోన్ : 7013525201. [H-778998]
- సికింద్రాబాద్ తాడ్‌బంద్ పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు క్యాషియర్స్ & బాయ్స్ కావలెను. జీతం: 13,000 + (1 లీటర్ కి 10పైసా కమిషన్) రూమ్+ఫుడ్+వసతి ఫ్రీ సంప్ర. ఫోన్.9949822338 [H-797692]
- ఆడ పనిమనిషి ఇంటిపని కొరకు, భోజనం +వసతి+10వేల జీతం & Office Assistants Girls 10th పాస్ అయిన వారు కావలెను. Dr. Srinivas ఫోన్: 9849596707. [HA-10792]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11209]
- చిక్కడపల్లి లో బ్యాంకు DSA లో పనిచేయుటకు (లోన్ కలెక్షన్స్) అనుభవం ఉన్న టెలికాలర్స్ స్త్రీ/పులు కావలెను. మంచి జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. Qly: 10th - Degree. ఫోన్ : 9959672756. [H-781690]
- అమీర్‌పేట్‌లో సెక్యూరిటీ సూ॥వైజర్స్ కా॥12గం. డ్యూటీ. జీ: 15వేలు. బేగంపేట్ & అమీర్‌పేట్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. డ్యూటీ. జీ: 13 వేలు. సంప్ర : 7032086797, 9949830907 [H-796788]
- అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & అకౌంటెంట్, RTC కార్గో అటెండర్స్ కావలెను. సంప్రదించండి: 9392663777, 9030001313, 9246663777 [HA-1335]
- CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైవర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797547]
- హైదరాబాద్‌లోని ప్రముఖ కలర్ ల్యాబ్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F), టెలి కాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం © 63003 59987, 86885 45999 [B-1176]
- నేత్ర హోంకేర్ సర్వీసెస్: హైదరాబాదు లో పెద్దవారికి, వృద్ధులకు సేవ చేయుటకు బేబీకేర్, ఇంటి/ వంటపనికి స్త్రీ/పు॥ కావలెను. జీతం: 16000 - 25000 రూం+భోజనం ఫ్రీ. 9676917002, 9908912806 [G-803]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786390]
- Wanted Exp Business Development Managers M/F And Field Officers for a Reputed House keeping/ Security Company located @Balanagar. 9000239575/ 9908881122 [H-781381]
- DTP Operators with Photo Shop & Coral Draw Desiners & Receptionist (F), Acrylics acp Walking Worker's, Welding Worker's & Redium DTP Operators Required. Good Package. Vanasthalipuram. Ph: 9246106629 [H-781498]
- Job opening for Data Centre Engineer BE/ B - Tech in Computer Science / IT completed can apply. Work place at Hyderabad. Call : 9845424322 [H-781382]
- Wanted Female Telecallers Qualification 10th to Degree. No Consultancy, Direct job, Fixed Salary. Address : Ameerpet. Contact 7075239265 [HA-11223]
- Wanted HR Min Exp 3years M/F F/T to work in Reputed Jewellery Showroom in Jubilee Hills Walk in Interview Ph : 9912525467. [HA-11224]
- For Our Expansion Program for the New Academic Year we are Looking for Senior and Junior Accountants with Accounting/ Audit knowledge. Also Looking for Teachers for all Subjects and Principals. Contact: 9100547885 [HA-10799]
- Wanted Qualified Maths Teacher in well Reputed School Near Hyderabad. Salary : Negotiable, Contact Cell : 98487 86993 [Y-784266]
- Req. MF Office Assistant with Computer Knowledge (12-15K) only 5 days a week Below 35yrs Share Market Consultancy. Moula-Ali, H.B. Colony. Ph: 9246339524 [H-797499]
- Wanted Female Telecallers Qly. 10-PG, Salary: 10,000-15,000/- Location Dilsukhnagar & Chaithanyapuri. Call: 9014344855. [H-797497]
- Wanted Agents PRO for MBBS Abroad & Female Tele Callers at S.R. Nagar, Fixed Salary & Good Insentives. Ph : 9553800026, 9121599823. [H-797486]
- Well Experienced Cook & House Keeping (Age 30-35yrs) Female, without any Issue 24/7 At home @ Bangalore. Call: 9731274722. [H-797495]
- M/s. VTL Global Supply Chain Solutions Private Limited. Required Customer Acquisition Executive for Hyd. Branch. Any Graduate with Excellent communication Skills with 1 or 2 years experience in Freight Forwarding, Custom Brokerage and Trucking. Interested Candidates may send their Resumes to hr@vtlpl.com with in 7 days. [H-797542]
- Work from home in Corporate Co., Retd. / VRS, Housewifes, Employees, Unemployees M/F, P/F Time, Age: 35+ only. Ph :7013794440 [HA-93564]

FACULTY TEACHERS

- హయత్‌నగర్ & చంపాపేట్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉంటూ పనిచేసే టీచర్స్, ట్యూటర్స్, పనివారు (ఫ్యామిలి) కావలెను. జీతం:15-40వేలు, ఫోన్: 8790998430, [H-797496]
- గ్రీన్‌ల్యాండ్ స్కూల్, ఉస్మానాబాద్, మహారాష్ట్ర ఫాలోయింగ్ సబ్జెక్టులకు హైస్కూల్ విభాగానికి టీచర్స్ అవసరం. సైన్స్, గణితం, ఆంగ్లము, సోషల్ ఆకర్షణీయమైన జీతం: (40 వేలతో ప్రారంభం), ఇంటర్వ్యూ: ఆదివారం ఉ॥ 11.30గం. నుండి, స్థలం: "హోటల్ సితార", అమీర్‌పేట మెట్రోస్టేషన్ దగ్గర, సంప్రదించండి: 9422645962, 9021468008. [HA-11219]
- Wanted Female Teachers With Good Communication Skills For Nursery To 2nd Class At Bachpan Moosapet Call: 7989400638, 9642325438 [H-797481]
- English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in TOP 500 Edu. Inst. Cont.: Ph : 9248481331 [HA-14648]
- The Model City School Erragadda, Requires Qualified PG/Degree with B.Ed Experienced Lady Teachers (E/m) to tech Mathematics, Physical Science, Biology, Social Studies, Telugu, Art and Craft & PET for classes VI to X (Part/ Full Time) and also all subjects Teachers for Primary Classes. Attractive Salary. Cell: 9618477763 [HA-924]
- Krishnaveni Talent High School, Req: Experienced Teachers for all the Subjects from VI to X Class. Ph : 9640413300, 9866272235 [HA-11220]
- Incharge, Tel, Hindi, Eng., Maths, Bio/Phy Science & Social for 6th-10 & Tel, Eng., Maths & Science for U.K.G.-5th. Nadergul, Kongara Kalan. Ph:8790190846, 9963635285. [HA-10794]
- Wanted Teachers to teach Hindi, Eng. EVS & Maths (I-V) & also Hindi, Eng. Maths, Phy Sci & Social (VI-X) at Krishnaveni Talent School, Musheerabad, Diamond Point. Cont: 9640800563 [H-781695]
- Wanted High School Teachers for HINDI F/L, Computer, St. Jude's High School, Jawaharnagar, Moula-Ali. Ph : 9246558399, 8886483501 [HA-93594]
- Incharge, Tel, Hindi, Eng., Maths, Bio/Phy Science & Social for 6th-10 & Tel, Eng., Maths & Science for U.K.G.-5th. Nadergul, Kongara Kalan. Ph:8790190846, 9963635285. [HA-10794]
- Wanted Teachers Nur-10th All Subjects Aaya & Watchman (Room Available) Wishdom High School, Kukatpally. Ph : 9182934762, 9160739456. [H-781378]
- Wanted Part Time faculty for Maths, Physics, Chemistry to teach for JEE/NEET long Term Batch@ our Institute. Good Salary. Ph: 9885609184 [H-780906]
- Required Teachers: Required full-Time teachers for teaching Science and Mathematics to higher classes and all subjects to primary in a reputed school at Begum Bazar. Also required computer operator and office assistant. Contact: 9849045914. [HA-93557]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.